# అయిదేళ్లలో రూ.500 కోట్ల పెట్టుబడి

## పెన్నార్ ఇండస్ట్రీస్

ఈనాడు, హైదరాబాద్: ఇంజినీరింగ్ సేవలను అందించే పెన్నార్ ఇండస్ట్రీస్ వచ్చే అయిదేళ్లలో వ్యాపార విస్తరణ కోసం రూ.500 కోట్ల పెట్టుబడి పెట్టబోతోంది. ఏటా రూ.100 కోట్ల చొప్పున ఈ పెట్టుబడులు ఉంటాయని సంస్థ నూతన ఛైర్మన్ ఆర్‌వీఎస్ రామకృష్ణ, వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఆదిత్య రావు సోమవారం ఇక్కడ చెప్పారు. కంపెనీని మరింత బలోపేతం చేసేందుకు, కొన్ని వ్యాపార విభాగాల నుంచి బయటకు వస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 9 విభాగాల్లో వ్యాపారాలు నిర్వహిస్తున్నట్లు, రానున్న రోజుల్లో 5 విభాగాలపైనే దృష్టి పెట్టబోతున్నట్లు పేర్కొన్నారు. ప్రధానంగా ప్రీ ఇంజినీర్డ్ బిల్డింగ్స్, ట్యూబ్స్, హైడ్రాలిక్స్, ఇంజినీరింగ్ సర్వీసెస్, ప్రాసెస్ అండ్ హీటింగ్ ఎక్విప్‌మెంట్ విభాగాలుంటాయని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలో రూ.44.17 కోట్ల నికర లాభాన్ని ఆర్జించినట్లు తెలిపారు. 2022-23 ఇదేకాల లాభం రూ.30.46 కోట్లతో పోలిస్తే ఇది 45.01% అధికమని వివరించారు. మిగిలిన రెండు త్రైమాసికాల్లోనూ ఇదే తీరు లాభాలు ఆర్జిస్తామనే విశ్వాసం వ్యక్తం చేశారు. ఫ్రాన్స్‌కు చెందిన కాడ్నం సంస్థను స్వాధీనం చేసుకోవడం ద్వారా ఏరోస్పేస్ వ్యాపారంలోకి అడుగు పెట్టినట్లు వివరించారు. మొత్తం 3వేల మంది ప్రత్యక్ష ఉద్యోగులుండగా, 7వేల మందికి పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.




**11న ఫారం వద్ద రైతు అమ్మకం ధరలు (నెక్)**

(100కు రూపాయలలో)

| | |
|---|---|
| హైదరాబాద్ | 550 |
| వరంగల్ | 552 |
| 12వ తేదీకి | |
| విజయవాడ | 571 |
| గోదావరి | 571 |
| విశాఖపట్నం | 580 |
| చిత్తూరు | 583 |